ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం | 5 | మార్చి | 2024 పేజీలు: 6

## మోతెలో నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభం

మోతె మర్చి 4( ప్రజాజ్యోతి ): మోతె మండల కేంద్రంలో చెన్న కేశవ పురం రహదారి వెంట నూతనంగా ఏర్పడిన స్వస్తిక్ గార్డెన్స్ ఎండ్ ఫంక్షన్ హాల్ కు కోదాడ శాసనసభ్యులు నలమాధ ఉత్తమ్ పద్మావతి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసి జ్యోతి వెలిగించారు.ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.... అందరికి అందుబాటులో శుభ కార్యములు జరుపుకునే అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మండల నాయకులు సామ వెంకట్ రెడ్డి, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలనపై వేగం పెంచండి

### భూ సమస్యలపై సత్వరమే స్పందించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 04(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో భూసమస్యల పై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరమంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత తో కలసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ..మిగతా 2లో

## ఆర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ మార్చి 04(ప్రజాజ్యోతి): ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఆర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఆర్జీలను స్వీకరించారు. ఆర్జీల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు. దానివల్ల



దరఖాస్తుదారులకు మేలు కలుగుతుందని అన్నారు. ముఖ్యంగా నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాల్సిన ఆర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లా స్థాయితో పాటు, కిందిస్థాయి అధికారులు సైతం ఫిర్యాదుల పరిష్కారంలో చొరవ చూపాలని తెలిపారు. కొన్ని ఫిర్యాదుల పరిష్కారం లో భాగంగా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## కలెక్టరేట్ ఎదుట వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

**కోడలి నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ కలెక్టర్‌కు వేడుకోలు**
**మరణించిన కొడుకు ఉద్యోగం చేస్తున్న కోడలు అత్తమామలను పట్టించుకోని వైనం**



2

## స్వశక్తితో ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలి

### ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల మార్చి 04(ప్రజాజ్యోతి): స్వశక్తితో ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బలి రాంరెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వశక్తితో ఉపాధి మార్గాన్ని మెరుగుపర్చుకోవాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలని సమాజ హితం కోసం చేస్తున్న పనుల్లో పాలు పంచుకోవాలని ఈ సందర్భంగా బొబ్బలి రాంరెడ్డి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోకల దేవదాస్, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, ఏర్పుల పరమేష్, బట్టు ఐలేష్, జీట్ట చంద్రకాంత్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా నూతన పరిజ్ఞానం

**కేవీకే ఇంచార్జి, సీనియర్ శాస్త్రవేత్త డి. నరేష్**

గరిడేపల్లి మార్చి 04(ప్రజా జ్యోతి): బియస్సి వ్యవసాయం డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా వృత్తి నైపుణ్యత పొందిన విద్యార్ధిని విద్యార్దులు నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని పొందగలుగుతారని,ఈ విజ్ఞానాన్ని రైతులకు అందించడానికి కృషీ చేయాలని కే.వి.కే ఇంఛార్జి సీనియర్ సైంటిస్ట్ డి. నరేష్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రం లో సికింద్రాబాద్ కి చెందిన లయోలా అకాడమీ

బియస్సి వ్యవసాయ డిగ్రీ విద్యార్థుల గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పలు అంశాలపై సూచనలు చేశారు. కేవీకే శాస్త్రవేత్తల పర్యవేక్షణ లో విద్యార్థులు వివిధ గ్రామాలలో ఉంటూ వ్యవసాయ స్థితి గతులను అధ్యయనం చేస్తూ ఆతిద్య రైతు క్షేత్రాలను సందర్శించారని అన్నారు. కేవీకే లో నూతన సాంకేతిక పరిజ్ఞానం ను పంటల సాగులో మెలకువలను బోదిస్తూ విద్యార్థులకు కృషి అనుభవాన్ని కలుగ జేస్తున్నామని తెలియజేసారు. అదే విధంగా బియస్సి వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు 3 నెలల పాటు గ్రామాలలోనే ఉంటూ గ్రామీణ స్థితి గతులు, వనరులు, రైతులు పంటల సాగులో ఆచరిస్తున్న పద్ధతులు నూతన సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం మొదలగు అంశాలు అధ్యయనం చేశారని అన్నారు. అంతేకాకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శనలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహనా కలిపించారని తెలియజేసారు. రావే విద్యార్థులు లలిత, నేహ, శీతల్, అఖిల్, రాజ్ పుత్, పవన్ తదితరు విద్యార్థులు మాట్లాడుతూ కేవీకే శాస్త్రవేత్తల సూచనలు,సలహాల ద్వారా గ్రామీణా కృషి అనుభవం పొందడం,ప్రాక్టికల్ గా పంటల సాగు గురించి ఎంతో నేర్చుకొన్నామని ఇది ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు.అనంతరం గ్రామీణ కృషి అనుభవం పూర్తి చేసుకొన్న లయోలా అకాడమీ విద్యార్థులకు ముఖ్య అతిధి కే.వి.కే ఇంఛార్జి సీనియర్ సైంటిస్ట్ డి. నరేష్ సర్టిఫికెట్స్ ని అందించారు.ఈ కార్యక్రమం లో కేవీకే శాస్త్రవేత్తలు సిహెచ్. నరేష్, డి. డాఎం టీ. మాధురి, ఏ కిరణ్,ఏ. నరేష్,రావే కోఆర్డినేటర్ లతో పాటు 44 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఫోటో: విద్యార్థులకు రావే సర్టిఫికెట్స్ అందజేస్తున్న కే.వి.కే ఇంఛార్జి సీనియర్ సైంటిస్ట్ అండ్ హేడ్ డి. నరేష్ మరియు కె వి కె శాస్త్రవేత్తలు



# ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలనపై వేగం పెంచండి

**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాలు,పట్టణాల్లో నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని సూచించారు.ముఖ్యంగా గ్రామాల్లో జాబ్ కార్డ్ ఉన్న కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు.ప్రజాపాలన సేవ కేంద్రాల లలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదిశగా ప్రత్యేక అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.అదేవిదంగా జిల్లాలో వచ్చే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాలు నియోజక వర్గాల వారీగా చేపట్టాలని,గత శాసన సభ



ఎన్నికల్లో నియమించిన నోడల్ అధికారులు,సెక్టార్ అధికారులు ఎంతో నిబద్ధతతో పని చేసారని వచ్చే లోక్ సభ ఎన్నికలలో అదేతరహ అధికారులు తమకు కేటాయించే విధులు సమర్ధవంతంగా చేపట్టాలని అన్నారు.జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రజావాణిలో వివిధ భూ సమస్యలపై 92 దరఖాస్తులు అందాయని అలాగే ఇతర శాఖల నుండి 39 మొత్తం 131 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ. ఓ అప్పారావు,డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డి.పి.ఓ సురేష్ కుమార్, డి.ఏ.ఓ శ్రీధర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,అర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

**కోడలి నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ కలెక్టర్‌కు వేడుకోలు**

**మరణించిన కొడుకు ఉద్యోగం చేస్తున్న కోడలు అత్తమామలను పట్టించుకోని వైనం**

మునగాల మార్చి 4 (ప్రజా జ్యోతి): పోలీస్ ఉద్యోగం చేస్తున్న ఒక్కగానొక్క కొడుకు తమను ఎంతో సంతోషంగా చూసుకుంటాడని ఆనందపడ్డారు ఆ తల్లిదండ్రులు... కొడుకు కులాంతర వివాహం చేసుకున్నప్పటికీ ఆమోదించి అక్కున చేర్చుకున్నారు... నిండు నూరేళ్లు ఉండాల్సిన కొడుకు చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో కానరాని లోకాలకు వెళ్లడంతో కన్నీరు మున్నీరయ్యారు.. కొడుకు ఉద్యోగం కోడలికి రావడంతో సంతోషపడ్డారు... ఉద్యోగం చేస్తున్న కోడలు పట్టించుకోకపోవడంతో ఆవేదన చెంది సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆత్మహత్య ప్రయత్నంకు ఒడిగట్టిన వృద్ధ దంపతుల సంఘటన అందరిని కలచివేసింది. తెలిసిన వివరాల ప్రకారం మునగాల గ్రామానికి చెందిన పిడమర్తి ఎలిశమ్మ వెంకన్న దంపతులకు చిరంజీవి అనే కుమారుడు



ఉన్నాడు. ఆయన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఇంటలిజెన్స్ విభాగంలో కానిస్టేబుల్ గా పని చేస్తూ కులాంతర వివాహం చేసుకొని 6-6-2022లో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. భర్త చిరంజీవి మరణించడంతో కోడలు బొమ్మన బోయిన రజినీకి డిజిపి కార్యాలయం హైదరాబాదులో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం ఇచ్చారు. 28-8-2023న వయోవృద్ధులైన చిరంజీవి తల్లిదండ్రుల పోషణ కోసం కోదాడ ఆర్డిఓ రజిని జీతం నుంచి ప్రతినెల 5000 ఇచ్చేలా నిర్ణయించారు. అలాగే చిరంజీవికి ఉన్న ఆస్తిలో ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ ను మూడు వాటాలుగా తీర్మానించి ఒక వాటా చిరంజీవి తల్లిదండ్రులకు, మరో వాట ఒక్క అమ్మాయికి, ఇంకో వాట మరో అమ్మాయికి, ప్రభుత్వం నుంచి వచ్చే ఉద్యోగం రజినీకి ఇచ్చేలా ఒప్పందాలు చేశారు. ఈ ఒప్పందానికి అంగీకరిస్తూ రజిని సంతకాలు చేసినప్పటికీ అమలు చేయకుండా తాను డిజిపి కార్యాలయంలో ఉద్యోగస్తురాలినని తనను ఎవరు ఏమీ చేయలేరని ఎలాంటి బెనిఫిట్స్ మీకు ఇవ్వలేనని దిక్కున చోట చెప్పుకోవాలంటూ మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుంది. మనమరాళ్లను కూడా చూడకుండా కులం పేరుతో దూషించి మమ్మల్ని ఎన్నోసార్లు ఇంటి నుంచి బయటకు గెంటి వేసిందని రిక్షా తొక్కి కాయ కష్టం చేసి చదివించి ప్రయోజకుడ్ని చేసిన కొడుకు ఉద్యోగం సాధించి కానరాన్ని లోకాలకు వెళ్లాడని ఇప్పుడు మాకు దిక్కు ఎవరని ప్రశ్నించారు. తిండి కూడా లేని నిరుపేదలమని మా యందు దయవుంచి జీవన భృతి కల్పించాలని వారు జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులను వేడుకున్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజంకు కృషి




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 04(ప్రజాజ్యోతి):నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి నల్లగొండ కి చెందిన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్ర సంఘం ఆధ్వర్యంలో ఎస్ వి డిగ్రీ కాలేజీ సెమినార్ హాల్‌లో ఎయిడ్స్‌పై యువతకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా విచ్చేసి యువత ఇలాంటి అవగాహన సదస్సులను ఉపయోగించుకోవా లని ప్రోత్సహించారు.యువత తమ తమ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. 2030 నాటికి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. లైంగిక వ్యాధులు, ఎయిడ్స్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలంగాణ రాష్ట్ర నియంత్ర సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుధాకర్,సంపతయ్య వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాస రచన,డ్రాయింగ్,క్విజ్ పోటీలు నిర్వహించి మొదటి,ద్వితీయ,తృతీయ నగదు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సదస్సులో ఉమ్మడి జిల్లా ఎన్ వైకే యువజన అధికారి ప్రవీణ్,కొండ నాయక్, వలంటీర్ మణికంత,మధు,కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్,నవీన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




# మరణంలో మాతృమూర్తి నేత్రధానం

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 04 (ప్రజాజ్యోతి): బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో తన మాతృమూర్తి మరణించిన ఇంకొకరి జీవితంలో వెలుగులు నింపాలనే సహృద్దేశంతో తన తల్లి కళ్ళను దానం చేసిన సంఘటన భూధన్ పోచంపల్లి మండలంలోని గౌస్కొండ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదివారం రోజున వాకిటి లక్ష్మమ్మ హయత్ నగర్ లో రోడ్డు దాటుతుండగా బస్సు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆమెను అంబులెన్స్లో హుటాహుటిన ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్లో తరలించారు. చికిత్సపొందుతూ సోమవారం ఆమె మరణించింది. హయత్ నగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన తల్లీ మరణవార్త విన్న కుమారులు వాకిటి బాల్ రెడ్డి జంగా రెడ్డి అంత దుఃఖంలో కూడా మాతృమూర్తి కళ్ళు దానం చేయలని నిర్ణయించుకొని ఎల్.వి ప్రసాద్ హాస్పిటల్ సమాచారం ఇచ్చి నేత్రదానం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి బిఆరెస్ నాయకులు నివాళులు అర్పించారు.



# దశాబ్ద కాలంగా ఒకే చోట ఉద్యోగాలు చేస్తున్న అధికారులు

**13 ఏళ్లుగా పశు వైద్యాధికారి...**
**పదేళ్లుగా కస్తూర్బా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌లు..**
**ఉద్యోగం వచ్చిన నాటి నుంచి ఒకే చోట పై అధికారులను తప్పుదారి పట్టిస్తూ...**
**ఎన్ని ఆరోపణలు వచ్చినా అక్కడే ఉంటూ అవురా! అంటూ ఆశ్చర్యపోతున్న ప్రజలు**



సంస్థాన్ నారాయణపురం, మార్చి 04, (ప్రజాజ్యోతి) : ఉద్యోగాలు వచ్చిన నాటి నుంచి దశాబ్ద కాలంగా ఒకేచోట ఉద్యోగాలు నిర్వహిస్తున్న గెజిటెడ్ స్థాయి అధికారులు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పనిచేస్తుండడం పట్ల పలువురు అవురా...! అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి గెజిటెడ్ ఉద్యోగస్తులు మూడేళ్లు లేదంటే ఐదేళ్లు ఒకే చోట పనిచేయడం అందరికీ తెలిసిన విషయమే. కానీ సంస్థాన్ నారాయణపురం మండలంలో పనిచేస్తున్న ఆ ముగ్గురు ఉద్యోగులు మాత్రం ఎన్ని ఆరోపణలు వచ్చినా ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని ఒకే చోట ఉద్యోగం చేస్తుండటం చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు. మండల కేంద్రంలోని పశు వైద్యాధికారి డాక్టర్ అభినవ్ కుమార్ ఉద్యోగం వచ్చిన నాటి నుంచి గత 13 సంవత్సరాలుగా ఇక్కడే ఉద్యోగం చేస్తుండటం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. గొర్రెల యూనిట్ల మంజూరి సమయంలో, రైతులకు వైద్యం అందించడంలో సమయానికి రావడంలేదని ఆరోపణలు వచ్చినా, ఇటీవల ప్రత్యేక అధికారిగా మంచినీటి సమస్యను పరిష్కరించడం లేదని గిరిజనులు ఫిర్యాదు చేసినా ఆ అధికారిపై ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఉద్యోగం వచ్చిన నాటి నుంచి కనీసం బదిలీ కూడా ఈ శాఖలో లేకపోవడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి ఉద్యోగిని బదిలీ చేస్తున్న ప్రభుత్వం ఈ శాఖలో మాత్రం అలాంటి పరిస్థితి లేకపోవడం ఆశ్చర్యం గా మారింది. అలాగే కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివరంజని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం ఆశీర్వాదం లు గత పదేళ్లుగా ఒకే చోట ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శివరంజని పై పలు ఆరోపణలు వచ్చాయి. హాస్టల్ విద్యార్థునులకు మెనూ ప్రకారం వంట చేసి పెట్టడం లేదని, వంట మనుషుల ద్వారా సరుకులను గోల్మాల్ చేయిస్తున్నట్లు బయటికి వచ్చాయి. ఉన్నతాధికారులు సైతం పాఠశాలకు వచ్చి విచారణ జరిపారు. గతంలోనూ ఇలాంటి ఆరోపణలు చాలా వచ్చాయి. అయినా ఆ ప్రిన్సిపల్ పై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తూ పిల్లలకు సరియైన తిండి పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో ప్రశ్నించిన ఉపాధ్యాయులను సైతం ఆ ప్రిన్సిపల్ పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు తెలుస్తుంది. సమయపాలన కూడా పాటించకుండా రెండు మూడు రోజులకు ఒక మారు వచ్చి సంతకాలు చేసుకుంటున్నట్లు విచారణలో ఉన్నతాధికారులు సైతం గుర్తించినట్లు తెలిసింది. ఇక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం సైతం గత 10 సంవత్సరాలుగా ఇక్కడే పని చేస్తున్నారు. నూతన ప్రభుత్వంలోనైనా పదేళ్లుగా పనిచేస్తున్న ఈ అధికారులను వెంటనే బదిలీలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ పంపిణీ

**చిలుకూరు మండలం నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, దాత నల్లబోలు సంజీవరెడ్డి**

చిలుకూరు : మార్చి 4 (ప్రజాజ్యోతి): మండలంలోని నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇన్ఫోసిస్ సాఫ్టువేర్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్న నల్లబోలు సంజీవరెడ్డి సోమవారం ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూత నివ్వాలని అన్నారు. అనంతరం 70 మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ పంపిణీ చేసిన నల్ల బోలు సంజీవరెడ్డిని పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, గ్రామ కార్యదర్శి సౌరిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లగొండ శ్రీనివాస్, సహోపాధ్యాయులు శ్రీనివాస్, శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం

నడిగూడెం ,మార్చి 4 ,ప్రజా జ్యోతి: నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగురి గోపి అన్నారు. సోమవారం మండలంలోని శ్రీరంగాపురం, చాకిరాల గ్రామాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. గత 60 ఏళ్ళు గా రసాయన వ్యవసాయం చేస్తున్నామని దీంతో భూసార%శీ% దెబ్బతింటున్నదన్నారు.




అలాగే విపరీతంగా పురుగు మందులు ఉపయోగించడం వలన రోగాల బారిన పడుతున్నామన్నారు. కాబట్టి ప్రతి రైతు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జీవామృతం, ఘనజీవామృతం, నీమస్త్రం, ఆవు మూత్రం పేడ ఇంగువ కాషాయం, వావిలాకు కాషాయం ఇంకా పలు రకాల ద్రావనాలు తయారీపై, వాటి ఉపయోగాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 24గంటలు విధులు నిర్వహించే శక్తిమాన్‌లు లైన్ మేన్‌లు

**జాతీయ లైన్మెన్ల దినోత్సవం సందర్భంగా పలువురికి సన్మానం**

మిర్యాలగూడ, మార్చి 04, ( ప్రజా జ్యోతి ): విద్యుత్ సంస్థలు రేయ్ అనకా పగలనకా 24 గంటలు విధులు నిర్వహించే లైన్మెన్లు శక్తిమాన్ లని మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ అన్నారు. సోమవారం జాతీయ లైన్మెన్ల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుబోగవెల్లి వెంకటరమణ చౌదరి, గంట సంతోష్ రెడ్డి లు విద్యుత్ సిబ్బందికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ కు జీవనాధారం గా ఉన్న రంగాలలో విద్యుత్ రంగం కూడా ఒకటని అన్నారు. విద్యుత్ రంగంలో లైన్మెన్ ల సేవలను కొనియాడారు. లైన్ ఇన్స్పెక్టర్లు మారం శ్రీనివాస్, రామచందర్, లైన్మెన్లు సోమాచారి, శ్రీరాములు, మోతిలాల్, జనార్ధన్ సీతా రాములు నరేందర్ రెడ్డి, శ్రీధర్, చాంద్ పాషా, ఆంజనేయులు వెంకటేశ్వరరావు, కృష్ణ,గాలీబ్, తదితర సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# నిరక్షరాస్యులైన వయోజనలను గుర్తించి విద్యను అందించేందుకు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**



నల్లగొండ మార్చి 04(ప్రజాజ్యోతి): తెలంగాణలో న్యూ ఇండియా లిట్రసి ప్రోగ్రాం కింద నిరక్షరాస్యులైన వయోజనలను గుర్తించి వారికి విద్యను అందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణలో న్యూ ఇండియా లిట్రసి కార్యక్రమం పై ఆమె అధికారులతో సమావేశమయ్యారు. మొదటి సంవత్సరం జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆయా శాఖల ద్వారా చదువు రాని 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వారిని గుర్తించి వారికి ఆన్లైన్ లేదా మొబైల్ ద్వారా విద్యను అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ముఖ్యంగా మెప్మా, డి ఆర్ డి ఓ తదితర శాఖల ద్వారా చదువురాని వయోజనులను గుర్తించాలని చెప్పారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ డి .రాజ్యలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# విశ్వకర్మ పథకం కింద ఎక్కువ మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**



నల్లగొండ మార్చి 04(ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద ఎక్కువ మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మత్సశాఖ, ఎస్ సి,ఎస్ టి,బీసీ కార్పొరేషన్లు తదితర శాఖల ద్వారా చేతివృత్తుల వారికి ఇచ్చే యూనిట్లకు సంబంధించి వారికి అవగాహన కల్పించి మరింత ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఆయా శాఖల అధికారులు ఈ విషయంలో సంబంధిత చేతి వృత్తుల వారికి విస్తృతంగా తెలియ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ డీ నటరాజ్ జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# దోమల మందును పిచికారి చేయాలి

**ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధికార ప్రతినిధి జిల్లేపల్లి లింగరాజు**

మునగాల మార్చి 4 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీలో దోమలు మందు నివారణకు దోమల మందును స్ప్రేయింగ్ చేసే కార్యక్రమం చేపట్టాలనీ మండల అధికారులను ఆయన కోరారు. గ్రామాలలో విపరీతంగా పెరిగిపోయిన దోమలను అరికట్టాలని గ్రామ కార్యదర్శి, గ్రామ సిబ్బందితో దోమల మందును పిచికారి చేసే కార్యక్రమాన్ని చేపట్టి దోమలను అరికట్టాలని అయన డిమాండ్ చేశారు. దోమల కొట్టడం వలన మలేరియా, డెంగీ, ఫైలేరియా వంటి వ్యాధులు వస్తాయన్నారు. వెంటనే చర్యలు చేపట్టాలని దోమల నివారణ మందును పిచికారి చేయాలని ఆయన అన్నారు.



# చింతా లక్ష్మమ్మ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న**



మఠంపల్లి మార్చి 04 ప్రజా జ్యోతి: మఠంపల్లి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింత శేషగిరి రాజు సతీమణి చింతా లక్ష్మమ్మ సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించడంతో ఆ విషయం తెలుసుకొని వారికి సిపిఎం పార్టీ మాజీ శాసనసభ్యులు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ ద్వారా చేసి ఎండిపోతున్న పొలాలను ఆదుకోవాలని కోరినారు నీటి సమస్యతో బాధపడుతున్న రైతులు చేతికి వచ్చిన పంట కళ్ళముందె ఎండిపోయి పశువులకు ఆహారంగా మారుతుంటే రైతులు దిగులు పడుతున్నారని ఆయన తెలిపారు.జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జోక్యం చేసుకొని త్వరగా ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరినారు.పదేళ్లుగా రేషన్ కార్డు అందకపోవడంతో ఉచిత వైద్యం విద్య ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ఎన్నో కుటుంబాలు దూరమయ్యాయి అని కుటుంబాల సంఖ్య పెరుగుతున్న స్థాయిలో ఆహార భద్రత కార్డులు జారీ కాలేదాని దీంతో పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన వారంతా ఏళ్ల తరబడి ఆశగా ఎదురుచూస్తున్నారు.ఆరోగ్య శ్రీ పథకం కింద మెరుగైన వైద్యాన్ని ఉచితంగా పొందలేక ఆర్థికంగా పోతున్నారని వారన్నారు.ఈ కార్యక్రమంలో చింతా రాజు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్,మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను,హుజూర్నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా,కే వెంకట్ రెడ్డి,పాదిల రవి,కంటూ కోటయ్య, పాడిశెట్టి రాము,గుర్రం లింగమ్మ,చల్ల లింగయ్య,స్వాపం వెంకటరెడ్డి,అశోక్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# భువనగిరి కాంగ్రెస్ టికెట్ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలి



**యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లింగస్వామి**

నాగారం,మార్చి04. ప్రజా జ్యోతి. భువనగిరి పార్లమెంట్ టికెట్ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలని నాగారం మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దాసరి లింగస్వామి యాదవ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి గడచిన 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు.గత ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన, నిరుద్యోగ యువత పక్షాన అండగా నిలిచారు.ఇలా ఎన్నో కేసుల పాలై పోలీసుల చేతిలో లాఠీ దెబ్బలు తిన్నారు.కాంగ్రెస్ నిబద్ధుడిగా నిత్యం ప్రజల్లో వుంటూ ఎవరికి ఎలాంటి సహాయం కోరినా వారికి అండగానిలుస్తున్నారు.ఇలాంటి యువ నాయకుడికి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటిస్తే అఖండ విజయం సాధించి ఇక్కడి ప్రజలకు ముఖ్యంగా యువతకు అండగా ఉంటారని అన్నారు.

# రెండో రోజు పల్స్ పోలియో చుక్కలు

**చిలుకూరు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ నవ్య, సిబ్బంది**



చిలుకూరు : మార్చి 4 (ప్రజాజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యం లో పల్స్ పోలియో రెండో రోజు సోమవారం ఇంటింటికి తిరుగుతూ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు నవ్య, సుశీలలు మాట్లాడుతూ మండలంలో 100% పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బందితో ఇంటింటికి తిరుగుతూ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రమ్మ, సిహెచ్ఓ వినోద్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కురుమ సంఘం గ్రామ అధ్యక్షులుగా జూకంటి వెంకటేశం ఏకగ్రీవం

రాజపేట మార్చి 4 (ప్రజా జ్యోతి): రాజాపేట మండల కురుమ హడక్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బూరుగుపల్లి కురుమ సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో పెద్ద కురుమ జూకంటి వీరయ్య, గౌరవ అధ్యక్షులు జూకంటి చెన్నయ్య, అధ్యక్షులు జూకంటి వెంకటేష్, ఉపాధ్యక్షులు జూకంటి నరసయ్య, కార్యదర్శి జూకంటి సిద్దిరాజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారుపల్లి మాజీ సర్పంచ్ గౌర భిక్షయ్య, రేగు సిద్దులు, మండల కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉప్పల రమేష్ జన్మదిన వేడుకలు



రాజపేట, మార్చి 4 (ప్రజా జ్యోతి): రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు, యాదగిరిగుట్ట ఆర్యవైశ్య సత్రం కార్యదర్శి ఉప్పల రమేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ నాయకులతోపాటు పలువురు ప్రముఖులు శాలువా పూలమాల తో సత్కరించి కేక్ కట్ చేయించి మిఠాయి పంపిణీ చేశారు. ఆరోగ్యంకాపాడు కావాలంటూ, ప్లాస్టిక్ కూల్ డ్రింక్స్ నిషేధించాలంటూ కోరుతూ ఈ సందర్భంగా కొబ్బరి బొండం ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సట్టు తిరుమలేశ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, ప్రభాకర్, పాండవుల నరేందర్, జర్నలిస్టు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. సోషల్ మీడియా ద్వారా అన్ని పార్టీల నాయకులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనిల్ కుల సంఘాల పెద్దలు ప్రజా ప్రతినిధులు పలువురు పెద్దలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒకే దినపత్రికలో 27 సంవత్సరాల కాలం పాటు కొనసాగడం పట్ల ఉప్పల రమేష్ ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కోరారు. అంతకుముందు రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు ఉప్పల రమేష్ నిర్వహించగా ఆలయ అర్చక స్వాములు అష్టోత్తర పూజలతో వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# తెలంగాణలో 14 ఎంపీ స్థానాల్లో "కాంగ్రెస్ విజయం తథ్యం"

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**
**డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి**



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 04 (ప్రజాజ్యోతి): తెలంగాణలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం తథ్యం అని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి అన్నారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో 4 అమలు చేసిందని ఈనెల 11వ తేదీన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గత బిఆరెస్ ప్రభుత్వంలో రైస్ మిల్లర్ల యజమానులు పోచంపల్లిలో ఏ గ్రేడ్ ఉన్న ధాన్యాన్ని బి గ్రేడ్గా కొనుగోలు చేశారన్నారు. అదేవిధంగా పిలయపల్లి కాలువ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేశారన్నారు. జులూర్ పీఏసీఎస్ లో పలు అవినీతి ఆరోపణలు వచ్చిన డైరెక్టర్లు రాజీనామా చేసిన ఎవరు స్పందించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు మేలు ఉంటుదని తెలిపారు.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో కెఆర్ఆర్ కళాశాల విద్యార్థినిలు



కోదాడ టౌన్ మార్చి 4 (ప్రజా జ్యోతి): కోదాడ కేఆర్.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు కబడ్డీ లో రాణిస్తూ కళాశాల కు పేరు తెస్తున్నారు. బిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి కృష్ణ వేణి ఫిబ్రవరి 1నుండి 4వరకు హైదరాబాద్ లో జరిగిన 49వ జూనియర్ నేషనల్ కబడ్డీ పోటీ ల్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పక్షాన ఆడి బంగారు పథకం సాధించగా,బిఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న శ్రీజ ఈ పోటీ ల్లో తెలంగాణ టీంకు ప్రాతినిధ్యం వహించింది. తెలంగాణ అలగప్ప యూనివర్సిటీలో జరిగే జాతీయ పోటీల్లో ఎంజీ యూనివర్సిటీ జట్టు కు ప్రతినిధ్యం వహించినుండి. ఈ సందర్భంగా క్రీడాకారిణి లను కళాశాల ప్రిన్సిపల్ యం నాగు,కోచ్ లు నామ నర్సింహారావు,రమేష్,కళాశాల అధ్యాపకులు లు అభినందించారు.

# మిర్యాలగూడ విద్యుత్ డిఈఈ వెంకటేశ్వర్లు బదిలీ



మిర్యాలగూడ, మార్చి 04, (ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఏ వెంకటేశ్వర్లను బదిలీ చేస్తూ సోమవారం ట్రాన్స్ కో సీఎం డి ముషరాఫ్ ఫరూక్ రీజ్వి ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే వెంకటేశ్వర్లు రిలీవ్ చేసి, స్థానికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని నల్లగొండ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ను ఉత్తర్వులలో ఆదేశించారు. కొద్దిరోజుల క్రితమే త్రిపురారం లో చోటు చేసుకున్న ఒక సంఘటనకు బాధ్యత వహిస్తూ వెంకటేశ్వర్లకు సంజాయిషీ నోటీసు ఇస్తూ బదిలీ చేశారంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో వెంకటేశ్వర్లు తనకు ఎలాంటి బదిలీ జరగలేదని, కేవలం సోకాజ్ నోటీసు తో సరిపెట్టారంటూ పేర్కొన్నారు.కాగా వారం తిరగకుండానే తిరిగి బదిలీ చేస్తున్నట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

# ప్రజాపాలన హెల్ప్‌డెస్క్‌లో దరఖాస్తుల స్వీకరణ

**చిలుకూరు మండలం పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో**

చిలుకూరు : మార్చి 4 (ప్రజాజ్యోతి): చిలుకూరు మండలం పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన హెల్ప్ డెస్క్ లో సోమవారం తహసీల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ సబ్సిడీ, జీరో కరెంట్ బిల్లు రానివారు ప్రజా పాలన హెల్ప్ డెస్క్ లో మరో మారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక్కరోజులో 80 దరఖాస్తులు వచ్చినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రతాప్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, టైపిస్టు పద్మజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## ఎన్ఎస్ఎస్ యొక్క లక్ష్యం యువ విద్యార్థులకు సమాజ సేవ అందించడం

**ఎన్ఎస్ఎస్ విభాగ అధికారి శ్రీనివాసరావు**

గరిడేపల్లి మార్చి 04(ప్రజా జ్యోతి): ఎన్ఎస్ఎస్ యొక్క లక్ష్యం యువ విద్యార్థులకు సమాజ సేవ అందించడమని ఎన్ఎస్ఎస్ విభాగ అధికారి శ్రీనివాసరావు, డాక్టర్ నగేష్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో హుజూర్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం %×,××% ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శిక్షణ శిబిరం నాలుగో రోజుకు చేరింది. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోనీ ఉన్నత పాఠశాల తరగతి గదులను మరియు ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు శ్రీనివాసరావు డాక్టర్ నాగేష్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు

హుజూర్ నగర్, మార్చి 4 (ప్రజా జ్యోతి): మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇసుక అక్రమ రవాణా లాంటి పలు నేరాలకు పాల్పడిన వివిధ వ్యక్తులకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ జరిమానాలు విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 14 మంది వ్యక్తులు, చింతలపాలెం మండలంలో ఇద్దరు వ్యక్తులు, గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు, హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు వ్యక్తులు, మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు. అంతేకాకుండా చింతలపాలెం మండలంలో ఇద్దరు వ్యక్తులు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ పోలీసులకు చిక్కారు వారందరి పై ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ.లు కేసులు నమోదు చేసి వారిని కోర్టుకు రిమాండ్ చేయగా వారు న్యాయస్థానంలో న్యాయమూర్తి ఎదుట తమ, తమ నేరాలను అంగీకరించడంతో వారందరికీ కలిపి మొత్తం 28 వేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి మారుతి ప్రసాద్ సోమవారం తీర్పులు చెప్పారు. జరిమానా పైకం చెల్లించనట్లయితే ఒక్కొక్కరు మూడు రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆయా తీర్పులలో న్యాయమూర్తి పేర్కొన్నారు. జరిమానా పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్**





చివ్వెంల మార్చి 04(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 6 గ్యారంటీల అమలులోని గృహజ్యోతి,మహాలక్ష్మి పథకాల కొరకు వివరాల సవరణలకు దరఖాస్తు,నూతన అభయహస్తం దరఖాస్తు స్వీకరణలకు ప్రజా పాలన సేవా కేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ చివ్వెంలలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ తెలియజేశారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

**మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**



హాలియా,మార్చి4(ప్రజా జ్యోతి) :నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. అనుముల మండలంలోని పేరూరు స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మదాయ శాఖ ఇన్ స్పెక్టర్ నిఖిల్ ధర్మకర్తల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ కాకతీయుల కాలంలో నిర్మించిన వేలాది సంవత్సరాలు చరిత్ర గల పేరూరు శివాలయంలో ఆధ్యాత్మిక దైవిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఆలయ ప్రాశస్త్యం భక్తులకు చేరుతుందని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ధర్మకర్తల సహాయ సహకారాలతో తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందు ధర్మకర్తలు చెన్నబోయిన శ్రీనయ్య,దుండిగల పెద్ద నరసింహ ఎడవల్లి సునీత జానపాటి వెంకన్న కొండోజు సైదాచారి పాండు నాయక్ రాకేష్ శర్మ లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పేర్ల సుమతి పురుషోత్తం,పిసిసి డెలిగేట్ కర్నాటి లింగా రెడ్డి, రావుల చిన బిక్షం యాదవ్,మలిగిరెడ్డి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,రిక్కల వెంకట్ రెడ్డి,శాగం పెద్ది రెడ్డి రామకృష్ణారెడ్డి, ఈవో వెంకటనారాయణ,సాంబయ్య ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక బాధ్యత కలిగిన యువకులకు అభినందనలు

పెన్ పహాడ్ మండలం మార్చి 4(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని సింగిరెడ్డిపాలెం గ్రామంలో తరచుగా ప్రమాదాలకు కారణం అవుతున్న స్పీడ్ బ్రేకర్ ను గుర్తించడానికి వీలుగా వైట్ పెయింట్ వేసి బాధ్యతను నెరవేర్చిన సింగరెడ్డి పాలెం గ్రామ యువకులు ముకేష్, నవీన్, శివ, రాంబాబులను గ్రామ ప్రజలు వాహనదారులు అభినందిస్తున్నారు. యువకులు మాట్లాడుతూ గ్రామం మీదుగా వెళుతున్న అనేక మంది వాహనదారులు రాత్రిపూట స్పీడ్ బ్రేకర్ ను గమనించలేక ప్రమాదాలకు గురవుతున్నార ని. ఈ పరిస్థితిని గమనించి మేము స్వయంగా మా సొంత ఖర్చులతో వైట్ పెయింట్ తీసుకొచ్చి స్పీడ్ బ్రేకర్ కు ఇరువైపులా పెయింటింగ్ వేసామని తెలిపారు. గ్రామ పరిధిలో మూలమలుపులు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని వాటివల్ల పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగాయని ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని పలువురు క్షతగాత్రులు అయ్యారని. వీటిపై అధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు యువకులు కోరారు.

## సీసీ రోడ్డు ను ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరికల రమేష్‌లి



మునగాల మార్చి 4(ప్రజా జ్యోతి): మునగాల మండలం రేపాల గ్రామంలో సోమవారం సిసి రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరికల రమేష్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సహకారంతో రానున్న రోజుల్లో రేపాల గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పార్టీ అని నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజవాడ కష్టయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల రాజేష్,పల్లి అమృతా రెడ్డి, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గండు జితేందర్,వొట్టికూటి శ్రీనివాస్, శివాలయ చైర్మన్ మెరుగు ముత్తయ్య,చిట్యాల ప్రభంజన్ రెడ్డి,బెజవాడ శ్రీను,సీతాల శ్రీను,గండు రామారావు, శొంఠి పరశురాములు,గండు నాగరాజు, కుంటిగొర్ల నాగరాజు, గండు రవి,కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ మాజీ యూత్ అధ్యక్షుడు వరికెల కృష్ణ ,మెరుగు గుమ్మడి తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెర్వు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి జాతరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్.లత**





సూర్యాపేట కలెక్టరేట్, మార్చి 04(ప్రజాజ్యోతి): సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జాతర ఏర్పాట్లపై జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 8 జరిగే జాతరకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని. శాఖల వారీగా నిర్దేశించిన పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వాహనాల పార్కింగ్,ఆలయ ప్రాంగనంలో బారికేడ్ల ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. గుడి ప్రాంగణంలో లైటింగ్ బార్కెట్స్ ఏర్పాటు చేయాలని,ఆలయ ప్రాంగనం చుట్టూ చదును చేసి ప్రభల ఏర్పాట్లకు సిద్దం చేయాలని పంచాయతీరాజ్ అదికారులను ఆదేశించారు. భక్తులకు సౌకర్యార్థం అన్ని రూట్లో బస్సులను నడపాలని ఆర్టిసి అధికారులకు సూచించారు. శానిటేషన్,భక్తులకు త్రాగునీరు ఏర్పాట్లు పరిశీలించాని డిఎల్‌పిఓ,ఎంపీడీవోలు,తహసిల్దార్ లకు సూచించారు. తాత్కాలిక టాయిలెట్స్ నిర్మాణం,మహిళల కొరకు ప్రత్యేకంగా షీ%--% టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయం చుట్టుపక్కల నిరంతర కరెంటు ఉండేటట్లుగా విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సేవల కొరకు ఎన్జీవోలను,ఎన్‌సీసీ విద్యార్థుల సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్,సూపరిడేంట్ పద్మారావు,రోడ్డు భవనాల శాఖ అధికారిని ప్రియదర్శిని,ఎంపీడీవో ఆలీ,ఆర్టీసీ డిఎం సురేందర్,తాహశీల్దార్ జ్యోతి,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఎంపీపీ గూడెపు శ్రీనివాస్**



హుజూర్ నగర్, మార్చి 4 (ప్రజా జ్యోతి): గ్రామాల్లో నీటి సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని హుజూర్ నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా మండలం లో ఎక్కడ నీటి సమస్య రాకూడదని, పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని తెలిపారు. బోర్ మోటార్ సదుపాయం గ్రామాలలో అవసరం ఉందో తెలిపినట్లయితే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామన్నారు.

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ మండలానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరైనట్లు ఎంపీపీ తెలిపారు. మండలంలో వివిధ గ్రామాలకు మంజూరైన నిధుల వివరాలు మాచవరం 1,50,000, అమరవరం 3 లక్షలు 50 వేలు, లక్కవరం 2 లక్షలు, అంజలి పురం 2 లక్షలు, సీతారామపురం 2 లక్షలు, కరక్కాయల గూడెం 2 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ తెలిపారు. నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఎంపీపీ కోరారు. ఈ సమావేశం ఎంపిడిఓ లావణ్య, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తుమ్మల శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి , ఆర్ డబ్ల్యు.యస్ ఏ.ఇ.శ్యామల, పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.